ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :108 గురువారం ఫిబ్రవరి 12 2026, పేజీలు - 4 వేల : 2/-

epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

# ఆస్తుల విలువను బట్టి వసూళ్ల దందాకు తెర లేపుతున్న మహబూబాబాద్ జిల్లా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం


**మహబూబాబాద్ జిల్లా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అక్రమాలకు అడ్డాగా మారింది డాక్యుమెంట్ రైటర్లుమధ్యవర్తులతో అధికారుల కుమ్మక్కు!?మహబూబాబాద్ జిల్లా పరిధిలోని మహబూబాబాద్ రిజిస్ట్రేషన్ శాఖ కార్యాలయంలో అక్రమాల పర్వం కొనసాగుతోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. భూములు, ఆస్తుల క్రయ-విక్రయాలకు సంబంధించిన ప్రక్రియలో నిబంధనలకు తిలోదకాలు చేస్తూ భారీ వసూళ్లకు పాల్పడుతున్నారన్న విమర్శలు తీవ్రంగా వినిపిస్తున్నాయి.**






(తెలంగాణ స్టేట్ బ్యూరో ప్రత్యేక కథనం)//మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక కథనంలో భాగంగా :డాక్యుమెంట్ రైటర్లతో ముందే కుదిరిన సెటిల్మెంట్‌మేరకు అధికారులు పని చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. రిజిస్ట్రేషన్ కోసం నేరుగా కార్యాలయానికి వెళ్తే పనులు జరగవు, తప్పనిసరిగా ప్రైవేటు మధ్యవర్తులను ఆశ్రయించాల్సిందేనని అప్లికెంట్లు బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఆస్తి విలువను బట్టి వసూళ్లకు దందా..ఆస్తుల రేట్ల ఆధారంగా వసూళ్లు జరుగు తున్నాయన్న ఆరోపణలు తీవ్రంగా ఉన్నాయి. కార్యాలయంలో ఒక్కరిద్దరు డాక్యుమెంట్ రైటర్లే 'ఆడిందే ఆట, పాడిందే పాటగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. వీరే అధికారులకు అత్యంత సన్నిహితంగా ఉండి, క్రయ-విక్రయాల్లో కీలక పాత్ర పోషిస్తూ పెద్ద ఎత్తున దందాలు సాగిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. సాయంత్రం లెక్కలు...వసూళ్ల బాగోతం..సమాచారం ప్రకారం, అధికారులు తమ వద్దకు వచ్చిన ప్రతి డాక్యుమెంట్‌ను పరిశీలించి అది ఏ డాక్యుమెంట్ రైటర్ నుంచి వచ్చిందో నోట్ చేసుకుంటారని, అనంతరం 'ఫీజు టు ఫీజు' పేరుతో వసూళ్లు జరుగు తున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందుకోసం ప్రత్యేకంగా నియమించుకున్న ఒక ప్రైవేటు వ్యక్తి సాయంత్రం వేళ డాక్యు మెంట్ రైటర్ల వద్దకు వెళ్లి, వారి పరిధిలో జరిగిన డాక్యు మెంట్ల సంఖ్య ఆధారంగా డబ్బులు వసూలు చేస్తాడని బాధితులు ఆరోపిస్తున్నారు. ప్రజా ప్రతినిధులతో సన్నిహిత సంబంధాలు? వున్నాయి ఆ సబ్ రిజిస్ట్రార్ కు కొంతమంది డాక్యుమెంట్ రైటర్లు విచ్చలవిడిగా సంపాదిస్తూ, జిల్లాలోని ప్రజాప్రతినిధులకు సన్నిహితంగా ఉంటూ అధికారులపైనే పెత్తనం చేసే స్థాయికి చేరుకున్నారన్న విమర్శలు పరిస్థితి తీవ్రతను సూచిస్తున్నాయి. దీంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని ఆవేదన వ్యక్తమవు తోంది.?జిల్లా రిజిస్ట్రార్ పర్యవేక్షణ ఎక్కడ?ఇన్ని ఆరోపణలు వినిపిస్తున్నా, మహబూబాబాద్ జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయంపై జిల్లా రిజిస్ట్రార్ పర్యవేక్షణ ఏమైందన్న ప్రశ్నలు తలెత్తుతు న్నాయి. అక్రమాలపై తక్షణమే విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతు న్నారు.మహబూబాబాద్ జిల్లా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఇంత అవినీతి అక్రమాలు జరుగుతున్న పట్టించుకోని అధికార యంత్రాంగాలు అతి త్వరలో మీ ముందుకు మరో సంచలనాత్మక కథనంతో అతి త్వరలో మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రికలో వేచి చూడండి



ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :108 గురువారం ఫిబ్రవరి 12 2026, పేజీలు - 4 వేల : 2/-

epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH


# డిప్రెషన్ ఒక్కటే కారణం కాదు

- విజయశాంతి రెడ్డి ఆత్మహత్య కేసులో కొనసాగుతున్న దర్యాప్తు
- కుటుంబ సభ్యులు సహా 12 మందిని విచారించిన పోలీసులు
- ఫోరెన్సిక్ నివేదిక అనంతరం స్పష్టతకు అవకాశం

హైదరాబాద్, ఫిబ్రవరి 11 (మనప్రజాప్రతినిధి): విజయశాంతి రెడ్డి మృతి కేసులో డిప్రెషన్ ఒక్కటే కారణమని ప్రచారంలో ఉన్న వార్తలను పోలీసులు ఖండించారు. ఆమె కేవలం మానసిక ఆందోళన కారణంగా ఆత్మహత్య చేసుకుందని చెప్పడం సరైనది కాదని స్పష్టం చేశారు. ఈ కేసులో అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోందని వెల్లడించారు.రైల్వే పోలీసులు మాట్లాడుతూ, సూసైడ్‌కు డిప్రెషన్ మాత్రమే కారణం కాదని పేర్కొన్నారు. ఘటనకు దారితీసిన ఇతర అంశాలపై కూడా విచారణ జరుగుతోందన్నారు. ఇప్పటివరకు కుటుంబ సభ్యులు సహా మొత్తం 12 మందిని విచారించినట్లు తెలిపారు. ఆఫీసులో ఆమెతో కలిసి పనిచేసిన సహోద్యోగుల వాంగ్మూలాలను కూడా నమోదు చేసినట్లు వెల్లడించారు. వ్యక్తిగత,



వృత్తి సంబంధిత అంశాలను పరిశీలిస్తూ దర్యాప్తును ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు.ఫోరెన్సిక్ నివేదిక వచ్చిన తర్వాత కేసులోని చిక్కుముడి వీడే అవకాశముందని పోలీసులు తెలిపారు. అన్ని ఆధారాలను పరిశీలించిన అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని స్పష్టం చేశారు.

## తాడేపల్లిగూడెం గూడ్స్ షెడ్ వంతెన పునర్నిర్మాణానికి నిధుల కోరింపు



- అమరావతి అసెంబ్లీలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను కలిసిన బొలిసెట్టి శ్రీను
- 85 ఏళ్ల పాత వంతెన శిథిలావస్థపై వివరాలు
- సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ

2

## చుండూరు కేవన్ పల్లి కార్యకర్తలను పరామర్శించిన వైఎస్ జగన్



- దాడులపై మాజీ ముఖ్యమంత్రికి వివరించిన బాధితులు
- న్యాయం కోసం పోరాటం కొనసాగుద్దామని పిలుపు
- ధైర్యంగా ఉండాలని కార్యకర్తలకు సూచన

తాడేపల్లి, ఫిబ్రవరి 11 (మనప్రజాప్రతినిధి): చుండూరు కేవన్ పల్లి గ్రామానికి చెందిన కార్యకర్తలు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను కలిశారు. తమపై తెలుగుదేశం పార్టీ శ్రేణులు దాడులు చేసిన విషయాన్ని ఆయనకు వివరించినట్లు తెలిపారు. ఇటీవల జరిగిన ఘటనలపై పూర్తి వివరాలు అందజేసి న్యాయం చేయాలని కోరారు. బాధితుల వాంగ్మూలాన్ని శ్రద్ధగా విన్న వైఎస్ జగన్, జరిగిన సంఘటనలపై ఆరా తీశారు. పార్టీ కార్యకర్తలపై దాడులు జరగడం బాధాకరమని పేర్కొన్నారు. చట్టపరమైన చర్యల ద్వారా న్యాయం సాధించేందుకు అవసరమైన సహాయం అందిస్తామని హామీ

2

## ఫీజు తిరిగి చెల్లింపు బకాయిలు రూ.1200 కోట్లు విడుదల




- మంత్రి నారా లోకేష్‌కు విద్యార్థుల కృతజ్ఞతలు
- తిరుపతిలో ఘనంగా పాలాభిషేకం

2

## కాంగ్రెస్ అరాచకాలకు లొంగలేదు గులాబీ సైన్యం కేటీఆర్

- పురపాలక సమరంలో పోరాట స్ఫూర్తికి అభినందనలు
- అధికార దుర్వినియోగంపై తీవ్ర విమర్శలు
- వేధింపులకు భారీ మూల్యం చెల్లించాల్సిందేనని హెచ్చరిక

2

## ఎన్టీఆర్ విగ్రహానికి సీఎం చంద్రబాబు నివాళి



- అసెంబ్లీ ప్రారంభం సందర్భంగా వెంకటపాలెంలో కార్యక్రమం
- మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి అంజలి ఘటించిన అచ్చెన్నాయుడు

2

## అసెంబ్లీ ప్రాంగణంలో వైఎస్సార్సీపీ నిరసన



- ప్రధాన ప్రతిపక్ష హోదాపై ఆందోళన
- శాంతి భద్రతల అంశంపై చర్చకు డిమాండ్
- నినాదాలతో మార్మోగిన అసెంబ్లీ ప్రాంగణం

2

## మున్సిపల్ ఎన్నికల్లో వార్ వన్ సైడ్ 90 శాతం స్థానాలు కాంగ్రెస్ ఖాతాలోకే మహేష్ కుమార్ గౌడ్



- పట్టణ ఓటర్ల మద్దతుతో ఘన విజయం సాధించబోతున్నామని ధీమా
- ఆరు గ్యారంటీలు, సంక్షేమ పథకాలకే ప్రజల పట్టం
- పారదర్శక పరిపాలనపై విశ్వాసమే విజయానికి కారణమని వ్యాఖ్య

2

## మున్సిపల్ ఎన్నికల్లో 80 శాతానికి పైగా విజయం కాంగ్రెస్‌దే మంత్రి పొన్నం ప్రభాకర్




- బీజేపీబీఆర్ఎస్ కలసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశాయని ఆరోపణ
- రెండు సంవత్సరాల్లో ప్రజాపాలన పథకాల అమలుపై విశ్వాసం
- కేంద్రం నిధులు ఇవ్వకుండా వివక్ష చూపుతోందని విమర్శ

హైదరాబాద్, ఫిబ్రవరి 11 (మనప్రజాప్రతినిధి):తెలంగాణ మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ముగిసిందని, ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్రవ్యాప్తంగా 80 శాతానికి పైగా మున్సిపాలిటీ స్థానాలను కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా జరిగిన ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ వైపు నిలిచారని తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కలసి ఎన్నికల వాతావరణాన్ని అపహాస్యం చేశాయని

2

# సంక్షోభంలో చిన్న పరిశ్రమలు

- ఆర్థిక ఒత్తిళ్లు.. మూతపడుతున్న యూనిట్లు
- బ్యాంకు రుణాలు అందని ద్రాక్షలా మారుతున్నాయా?
- ఉపాధి అవకాశాలపై ప్రభావం ఎంత?





డెస్క్, ఫిబ్రవరి 11 (మనప్రజాప్రతినిధి):దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషించే చిన్న పరిశ్రమలు ప్రస్తుతం అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. తయారీ, సేవా రంగాల్లో వేలాది యూనిట్లు ఆర్థిక ఒత్తిళ్లతో నెట్టుకొస్తున్నాయి. మార్కెట్ పోటీ పెరగడం, అమ్మకాలు తగ్గడం, ఖర్చులు అధికమవడం వంటి కారణాలతో కొన్ని యూనిట్లు మూతపడే పరిస్థితికి చేరుకున్నాయి. ఇది కేవలం వ్యాపార సమస్యగా కాకుండా, దేశ ఆర్థికాభివృద్ధిపై ప్రభావం చూపే అంశంగా మారుతోంది.

**- బ్యాంకు రుణాలు అందని ద్రాక్షలా మారుతున్నాయా?**

చిన్న పరిశ్రమలకు మూలధనం అత్యవసరం. కానీ బ్యాంకు రుణాలు పొందడం కష్టతరమవుతోందన్న వాదనలు వినిపిస్తున్నాయి. గట్టి అర్హత ప్రమాణాలు, తగిన భద్రతా పత్రాల అవసరం చిన్న వ్యాపారులను వెనుకడుగు వేయిస్తోంది. రుణాల మంజూరు ఆలస్యం కూడా యూనిట్ల పనితీరుపై ప్రభావం చూపుతోంది. ఫలితంగా అనేక సంస్థలు అధిక వడ్డీపై ప్రైవేట్ రుణాలవైపు మొగ్గుచూపుతున్నాయి.



**- ముడిసరుకు ధరల పెరుగుదల లాభాలు కరుగుతున్నాయా?**

ముడిసరుకు ధరలు, రవాణా ఖర్చులు, విద్యుత్ చార్జీలు పెరగడం చిన్న పరిశ్రమలపై అదనపు భారంగా మారింది. ఉత్పత్తి వ్యయం పెరిగినా, మార్కెట్‌లో ధరలను పెంచలేని పరిస్థితి ఉంది. ఫలితంగా లాభాలు క్రమంగా తగ్గిపోతున్నాయి. ఇది సంస్థల నిలకడను దెబ్బతీస్తోంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని చిన్న యూనిట్లు ఈ ఒత్తిడిని మరింతగా ఎదుర్కొంటున్నాయి.

**- ఉపాధి అవకాశాలపై ప్రభావం ఎంత?**

చిన్న పరిశ్రమలు లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తున్నాయి. ఈ రంగం బలహీనమైతే ఉపాధి అవకాశాలు కూడా తగ్గే ప్రమాదం ఉంది. యువతకు స్థానిక స్థాయిలో ఉపాధి అందించే ఈ రంగం కుదేలైతే, నిరుద్యోగం సమస్య మరింత తీవ్రం కావచ్చు. అందుకే చిన్న పరిశ్రమల స్థిరత్వం దేశ ఆర్థిక వ్యవస్థకు అత్యంత కీలకం. చిన్న పరిశ్రమలు కేవలం వ్యాపార యూనిట్లు మాత్రమే కావు. ఇవి దేశ ఆర్థిక నిర్మాణానికి పునాది. సరైన విధానాలు, సకాలంలో రుణాలు, ముడిసరుకు ధరల నియంత్రణ, మార్కెట్ మద్దతు లభిస్తే ఈ రంగం మళ్లీ బలోపేతం కావచ్చు. చిన్న పరిశ్రమల సంక్షోభాన్ని పరిష్కరించడం అంటే దేశ ఉపాధి భవిష్యత్తును కాపాడుకోవడమే.

## ఫీజు తిరిగి చెల్లింపు బకాయిలు రూ.1200 కోట్లు విడుదల

మెదటి పేజీ తరువాయి

తిరుపతి, ఫిబ్రవరి 11 (మన ప్రజాప్రతినిధి):గత ప్రభుత్వం పెండింగ్‌లో ఉంచిన ఫీజు తిరిగి చెల్లింపు బకాయిలలో రూ. 1200 కోట్లు విడుదల చేసినందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. బకాయిలు చెల్లించడంతో వేలాది మంది విద్యార్థులకు ఆర్థికంగా ఊరట లభించిందని పేర్కొన్నారు.తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య మరియు తెలుగు యువత ఆధ్వర్యంలో తిరుపతిలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. మంత్రి నారా లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలియజేశారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని నాయకులు తెలిపారు. ఫీజు తిరిగి చెల్లింపు బకాయిలు విడుదల చేయడం ద్వారా విద్యార్థులపై ఉన్న భారం తగ్గిందని పేర్కొన్నారు.విద్యా రంగ అభివృద్ధికి





ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు మద్దతు ప్రకటిస్తూ విద్యార్థి సంఘాలు అభినందనలు తెలియజేశాయి

## ఎన్టీఆర్ విగ్రహానికి సీఎం చంద్రబాబు నివాళి

మెదటి పేజీ తరువాయి

అమరావతి, ఫిబ్రవరి 11 (మనప్రజాప్రతినిధి): తెలుగు జాతి గర్వించదగ్గ నాయకుడు, స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి అసెంబ్లీ సమావేశాల ప్రారంభం సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వెంకటపాలెంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగువారి ఆత్మగౌరవానికి




ప్రతీకగా నిలిచిన ఎన్టీఆర్ సేవలను స్మరించుకున్నారు. ప్రజా పక్షపాతి నాయకుడిగా ఆయన అందించిన పాలన, సంక్షేమ కార్యక్రమాలు నేటికీ స్ఫూర్తిగా నిలుస్తున్నాయని నేతలు పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ఆయన వేసిన పునాది మార్గదర్శకమని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో పాల్గొన్న నేతల్లో మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కూడా ఉన్నారు. ఆ మహనీయుడికి అంజలి ఘటించడం తమకు గౌరవంగా భావిస్తున్నామని తెలిపారు. తెలుగు ప్రజల ఆశయాల సాధన కోసం ఎన్టీఆర్ చూపిన దారిలోనే ముందుకు సాగుతామని అన్నారు. అనంతరం అమరావతి రాజధానిలో ప్రజా పక్షాన పాలనను ముందుకు తీసుకెళ్లేందుకు అసెంబ్లీ సమావేశాలకు నేతలు బయలుదేరారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే విధంగా శాసనసభ కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. తెలుగు ప్రజల అభ్యున్నతే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

## మున్సిపల్ ఎన్నికల్లో 80 శాతానికి పైగా విజయం కాంగ్రెస్‌దే మంత్రి పొన్నం ప్రభాకర్

మెదటి పేజీ తరువాయి

ఆరోపించారు. ఎక్కడికక్కడ ఘర్షణ వాతావరణం సృష్టించి భౌతిక దాడులకు దిగారని విమర్శించారు. నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు పోలింగ్ కేంద్రంలోకి వెళ్లి భయభ్రాంతులకు గురి చేశారని, ప్రభుత్వాన్ని బదనం చేసే కుట్రలు పన్నారు అన్నారు. పోలీసులపై దాడులు, ఓటర్లను ప్రలోభపెట్టే చర్యలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. పది సంవత్సరాల పాలనలో మున్సిపాలిటీలకు నిధులు ఇవ్వలేని బీజేపీ ఇప్పుడు ఎన్నికల సమయంలో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. రెండు సంవత్సరాల ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, గ్యాస్ సబ్సిడీ, సన్న బియ్యం పంపిణీ, రేషన్ కార్డులు, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, రైతు భరోసా, రుణమాఫీ వంటి పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో చేసిన అభివృద్ధిని పట్టణాల్లోనూ కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు .కేంద్రం నుండి నిధులు విడుదల చేయకుండా వివక్ష చూపుతోందని, అయినప్పటికీ ప్రజల కోసం పనిచేస్తామని స్పష్టం చేశారు. బీజేపీ ఇచ్చిన హామీలను అమలు చేసే బాధ్యత వారిదేనని, అమలు చేసే వరకు కాంగ్రెస్ నిలదీస్తుందని హెచ్చరించారు. ఎవరెన్ని కుట్రలు చేసినా ప్రజలు కాంగ్రెస్ వైపు ఉన్నారని, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు



## చుండూరు కేఎన్ పల్లి కార్యకర్తలను పరామర్శించిన వైఎస్ జగన్

మెదటి పేజీ తరువాయి

ఇచ్చారు.ఈ సందర్భంగా కార్యకర్తలకు ధైర్యంగా ఉండాలని ఆయన సూచించారు. భయపడకుండా నిజం కోసం నిలబడాలని, న్యాయ పోరాటం కొనసాగుద్దామని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ హక్కులు సమానమని, అవి కాపాడటానికి కట్టుబడి ఉంటామని తెలిపారు. ఈ భేటీలో పార్టీ నేతలు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు. బాధితులకు అండగా ఉంటామని నాయకులు భరోసా ఇచ్చారు



## అసెంబ్లీ ప్రాంగణంలో వైఎస్సార్సీపీ నిరసన

మెదటి పేజీ తరువాయి

అమరావతి, ఫిబ్రవరి 11 (మనప్రజాప్రతినిధి): అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా అసెంబ్లీ ప్రాంగణంలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైయస్ జగన్‌మోహన్ రెడ్డి పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ప్రధాన ప్రతిపక్షంగా గుర్తింపు ఇవ్వడం లేదని ఆరోపిస్తూ నినాదాలు చేశారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు కుప్పకూలిన అంశంపై ప్రభుత్వం నిలదీయనివ్వడం లేదని వైఎస్సార్సీపీ నేతలు విమర్శించారు. ప్రజలకు సంబంధించిన కీలక అంశాలపై చర్చకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అసెంబ్లీ ప్రాంగణంలో పార్టీ శ్రేణులు నినాదాలతో మార్మోగించారు. ప్రజా సమస్యలపై సభలో మాట్లాడేందుకు అవకాశం కల్పించాలని కోరారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా జరిగిన ఈ నిరసన రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ప్రభుత్వం స్పందన ఎలా ఉంటుందో వేచిచూడాలి.




## తాడేపల్లిగూడెం గూడ్స్ షెడ్ వంతెన పునర్నిర్మాణానికి నిధుల కోరింపు

మెదటి పేజీ తరువాయి

అమరావతి, ఫిబ్రవరి 11 (మనప్రజాప్రతినిధి): అమరావతి అసెంబ్లీలో గౌరవ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌ను బొలిసెట్టి శ్రీను మర్యాదపూర్వకంగా కలిశారు. తాడేపల్లిగూడెం వార్పు రోడ్డులో ఉన్న 85 ఏళ్ల పాత గూడ్స్ షెడ్ వంతెన శిథిలావస్థలో ఉందని ఆయన వివరించారు. ఈ వంతెన దెబ్బతిన్న కారణంగా రైతులు, రవాణా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని తెలిపారు. పంటల రవాణా, సరుకు రవాణా సక్రమంగా సాగేందుకు వంతెన పునర్నిర్మాణం అత్యవసరమని అభ్యర్థించారు. ఇందుకోసం అవసరమైన నిధులు విడుదల చేయాలని కోరారు. సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా వంతెన పునర్నిర్మాణం చేపట్టే విషయాన్ని పరిశీలిస్తామని తెలిపారు.ఈ భేటీ సందర్భంగా స్థానిక ప్రజా సమస్యలపై మరికొన్ని అంశాలను కూడా చర్చించినట్లు సమాచారం.



## మున్సిపల్ ఎన్నికల్లో వార్ వన్ సైడ్ 90 శాతం స్థానాలు కాంగ్రెస్ ఖాతాలోకి మహేష్ కుమాయ్ గౌడ్

మెదటి పేజీ తరువాయి

హైదరాబాద్, ఫిబ్రవరి 11 (మన ప్రజాప్రతినిధి): తెలంగాణలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించబోతోందని తెలంగాణ టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లలో జరిగిన పోలింగ్ సరళిని పరిశీలిస్తే సుమారు 90 శాతం స్థానాల్లో కాంగ్రెస్ ఆధిక్యం సాధించబోతోందని తెలిపారు.ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలవుతున్న ప్రజా పాలన ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు పట్టణ ఓటర్లు మద్దతు తెలిపారని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి తీసుకుంటున్న వేగవంతమైన నిర్ణయాలు, పారదర్శక పరిపాలన, సామాజిక న్యాయానికి కట్టుబాటు కాంగ్రెస్ పట్ల విశ్వాసాన్ని బలపరిచాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు, పట్టణాభివృద్ధికి ప్రత్యేక నిధుల కేటాయింపు వంటి కార్యక్రమాలు ప్రజల మనసులను గెలుచుకున్నాయని వివరించారు. పట్టణ ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాలు, పారిశుధ్య వ్యవస్థ మెరుగుదలపై తీసుకున్న చర్యలు సానుకూల ప్రభావం చూపాయని తెలిపారు.ప్రజలు ఇచ్చిన ఈ మద్దతు బాధ్యతను మరింత పెంచిందని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ప్రతి మున్సిపాలిటీ, ప్రతి కార్పొరేషన్‌లో పారదర్శకతతో, ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతిపక్షాల అసత్య ప్రచారాన్ని ప్రజలు తిరస్కరించారని, మాట ఇచ్చి నిలబడే ప్రభుత్వమనే నమ్మకాన్ని కాంగ్రెస్ నిలబెట్టుకుంటుందని స్పష్టం చేశారు. ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన పార్టీ శ్రేణులు, అభ్యర్థులు, కార్యకర్తలకు ఆయన అభినందనలు తెలిపారు. పట్టణాల సమగ్రాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ అరాచకాలకు లొంగలేదు గులాబీ సైన్యం కేటీఆర్

హైదరాబాద్, ఫిబ్రవరి 11 (మనప్రజాప్రతినిధి): మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్ని అరాచకాలకు పాల్పడినా గులాబీ సైనికులు వీరోచితంగా పోరాడారని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పేర్కొన్నారు. ఆదిలాబాద్ నుంచి ఆలంపూర్ వరకు పురపాలక సమరంలో కార్యకర్తలు కనబరిచిన పోరాట స్ఫూర్తి పార్టీకి కొండంత బలం ఇచ్చిందని, ఆకాశమంత ఆత్మవిశ్వాసాన్ని నింపిందని తెలిపారు. రెండేళ్ల పాలనలో పరిపాలనా వైఫల్యాలను మూటగట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ ఓటమి భయంతోనే ఈ ఎన్నికల్లో దౌర్జన్యాలకు దిగారని కేటీఆర్ ఆరోపించారు. పంచాయతీ ఎన్నికల్లో ప్రారంభమైన పరాభవం పట్టణాల్లోనూ తప్పదనే ఆందోళనతో అడుగడుగునా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని విమర్శించారు.అక్రమంగా లూటీ చేసిన ప్రజాధనంతో ప్రజాతీర్పును మార్చాలన్న కుట్రలను తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోదని స్పష్టం చేశారు. పోలీసు శాఖను అడ్డం పెట్టుకుని బీఆర్ఎస్ శ్రేణులపై సాగించిన వేధింపులు, దాడులకు రేవంత్ రెడ్డి భారీ మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి, పరిపాలనను గాలికి వదిలేసి రాష్ట్రాన్ని సంక్షోభంలోకి నెట్టారని కేటీఆర్ విమర్శించారు. ప్రజల తీర్పు చివరికి సత్యాన్ని వెలుగులోకి తీసుకువస్తుందని పేర్కొన్నారు.



# సూరంపల్లిలో రైతుల ఆవేదన




మనప్రజాప్రతినిధి//ఫిబ్రవరి 11: సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలం సూరంపల్లి గ్రామంలో నిర్మించిన కూరగాయల మార్కెట్ యార్డ్ సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ ప్రారంభం కాకపోవడం గ్రామ ప్రజల్లో అసంతృప్తిని కలిగిస్తోంది. ప్రభుత్వాలు మారినా, అధికారులు మారినా, సర్పంచులు మారినా మార్కెట్ యార్డ్ మాత్రం వినియోగంలోకి రాకపోవడం గమనార్హం.గ్రామ రైతులు మరియు వ్యాపారులు తమ కూరగాయలను విక్రయించేందుకు సరైన స్థలం లేక ఇబ్బందులు పడుతున్నామని చెబుతున్నారు. మార్కెట్ యార్డ్ నిర్మాణం పూర్తయ్యాక కూడా ప్రారంభించకపోవడం వల్ల ప్రభుత్వం ఖర్చు చేసిన నిధులు వృథా అవుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం గ్రామంలో కూరగాయల విక్రయాలు రోడ్లపై, తాత్కాలిక ప్రదేశాల్లోనే జరుగుతున్నాయని, దీనివల్ల సమస్యలు మరియు అసౌకర్యాలు ఏర్పడుతున్నాయని స్థానికులు తెలిపారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి కూరగాయల మార్కెట్ యార్డ్‌ను ప్రారంభించి, రైతులు మరియు వ్యాపారులకు అందుబాటులోకి తీసుకురావాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి మార్కెట్ యార్డ్‌ను ప్రారంభించి నిర్వహణ చేపట్టాలని, గ్రామాభివృద్ధికి ఇది కీలకంగా మారుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్



మనప్రజాప్రతినిధి// సూర్యాపేట మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌లో భాగంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. బుధవారం స్థానిక కృష్ణానగర్ కాలనీ లో ఏర్పాటు చేసిన వార్డు నంబర్ 14, పోలింగ్ స్టేషన్ నంబర్ 49 వద్ద ఓటు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైనదని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఓటరు తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఓటరు పోలింగ్ కేంద్రానికి చేరుకుని నిర్భయంగా ఓటు వేయాలని, స్థానిక స్వపరిపాలనలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ముగిసిన మున్సిపాలిటీ ఎన్నికలు



మనప్రజాప్రతినిధి//కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా:ఎన్నికల సమన్వయానికి కృషిచేసిన పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపిన ఆత్రం సుగుణక్క.కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్‌నగర్, ఆసిఫాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారం, పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా, విజయవంతంగా ముగియడంలో కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీలు, ముఖ్య నాయకులు, కార్యకర్తలకు డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ ఎన్నికల సమయంలో పార్టీ శ్రేణులు క్రమశిక్షణతో, సమన్వయంతో పని చేసి ప్రజల్లో పార్టీ విధానాలను విస్తృతంగా చాటిచెప్పారని పేర్కొన్నారు. ప్రచారం నుంచి పోలింగ్ దశ వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రతి కార్యకర్త అప్రమత్తంగా వ్యవహరించారని కొనియాడారు. ప్రత్యేకంగా నియమితులైన అబ్జర్వర్లు, ఇన్‌చార్జీలు, మండల స్థాయి నాయకులు, బూత్ స్థాయి వరకు పర్యవేక్షణ నిర్వహించి ఎన్నికలు సజావుగా సాగేందుకు సహకరించారని తెలిపారు. పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఆమె అభినందనలు తెలియజేశారు. ప్రజాస్వామ్య పండుగైన ఎన్నికలను శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు సహకరించిన ఓటర్లకు, ఎన్నికల అధికారులకు, పోలీసు సిబ్బందికి సుగుణక్క ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహం, ఐక్యతతో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పార్టీ శ్రేణులకు ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనిల్ గౌడు, కిషన్ గౌడ్, సోమ శేఖర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు పస్తం పోసం, గుండా శ్యాం, సేవాదళ్ విలాష్, సుజిత్ ఖాన్, అడపా పుస్సన్న, గుండా రవీందర్, అబ్దుల్లా, షేక్ మహ్మద్, సుజయ్, విశ్వనాథ్ తదితరులు, యువ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# చేర్యాలలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్



**-83.41శాతం నమోదు**

మనప్రజాప్రతినిధి//చేర్యాల,జనగామ :జనగామ నియోజకవర్గం, చేర్యాల మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. బుధవారం ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభమైంది.అభ్యర్థుల భవితవ్యాన్ని తేల్చేందుకు ఓటర్లు ఉదయం నుండే తమ ఓటు హక్కును వినియోగించుకొన్నారు.ఈ ఎన్నికలలో మాజీ ఎమ్మెల్యే జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి,ఏడవ వార్డులో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే సాయంత్రం ఐదు గంటలలోపు క్యూ లైన్ లో ఉన్నవారికి ఓటు వేసేందుకు అధికారులు అవకాశం కల్పించారు.చేర్యాల మున్సిపాలిటీ పరిధిలో12 వార్డులు,24 పోలింగ్ కేంద్రాలు ఉండగా మొత్తం 13777 మంది ఓటర్లు ఉన్నారు.వీరిలో పురుషులు 6658 మంది,మహిళలు 7119 మంది ఉన్నారు. పోలింగ్ పూర్తయ్యేవరకు మొత్తంగా 11491 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.వీరిలో పురుషులు 5626 మంది,మహిళలు 5865 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. చేర్యాలలో 83.41 పోలింగ్ శాతం నమోదయ్యిందని అధికారులు తెలిపారు..ఇక ఫలితాలు ఈ నెల 13వ తేదీన వెలువడనున్నాయి. శుక్రవారం ఉదయం 8గంటల నుంచి మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది.ఆ రోజు సాయంత్రంలోపు ఎన్నికల ఫలితాలు కూడా వెలువడనున్నాయి.ప్రధాన పార్టీలైనా కాంగ్రెస్, బిఆర్ఎస్,బిజెపి,అభ్యర్థుల భవిత్యం ఎలా ఉండబోతుందో,ఓటర్లు తమ ఓటు ద్వారా ఇచ్చే తీర్పు ఎలావుంటుందో 13 వ తేదిన వెలువడే ఫలితాల్లో ఏర్పడనుంది.

# చేర్యాలలో పోలింగ్ సరళిని పరిశీలించిన కలెక్టర్ కే.హైమావతి



మనప్రజాప్రతినిధి//చేర్యాల,జనగామ:జనగామ నియోజకవర్గం,చేర్యాల మున్సిపాలిటీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దమ్మగడ్డ,పాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,ప్రభుత్వ జూనియర్ కళాశాల,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(కో ఎడ్యుకేషన్)లోని పోలింగ్ స్టేషన్ లలో ఓటింగ్ సరళిని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ...జిల్లాలోదుబ్బాక,గజ్వేల్,చేర్యాల,హుస్నాబాద్ మున్సిపాలిటీలలో 72 వార్డులలో 176 పోలింగ్ కేంద్రం లలో ఓటింగ్ సరళి సజావుగా జరుగుతుందని తెలిపారు.ఈ రోజు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఓటర్లు తమకు కేటాయించిన పోలింగ్ బూత్ లకు వచ్చి వారి ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు.అక్కడక్కడ వైద్య శిబిరం,బిఎల్ఓ స్లిప్ పంపిణీ పోలింగ్ కేంద్రం లోపల ఉండడం చూసి ఆగ్రహం వ్యక్తం చేసి వెంటనే కేంద్రం బయటకు మార్చాలని అధికారులను ఆదేశించారు.పోలింగ్ సిబ్బందికి మధ్యాహ్న భోజనం,సాయంత్రం స్నాక్స్ అందజేయడంలో లోటు పాట్లు జరగకుండా నిన్నటి రోజు అక్కడక్కడ జరిగిన భోజన లోపాలు జరగకుండా చూసుకోవాలని మున్సిపల్,రెవెన్యూ అధికారులను ఆదేశించారు.పోలింగ్ కేంద్రంలో వంద మీటర్ల వరకు వాహనాలను అనుమతి లేదని వృద్ధులను వికలాంగులను వీల్ చైర్ ద్వారా లోపలికి తీసుకురావాలని,ఫోన్ అనుమతి లేదని పోలింగ్ స్టేషన్ కి 100 మీటర్ల పరిధిలో 144 సెక్షన్ అమలు చేస్తూ గట్టి బందోబస్తు నిర్వహించాలని పోలిస్ అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట ఏసిపి వెంకట్రావు, మున్సిపల్ కమిషనర్ నాగేందర్,తహసిల్దార్ దిలీప్ కుమార్,తదితరులు ఉన్నారు.

# మహాత్మా గాంధీ జాతీయ అవార్డు అందుకున్న వేగ్గళం సీతాలత శ్రీదేవి







మన ప్రజ ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట:టి.ఆర్.వి.ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మా గాంధీ జాతీయ అవార్డులు2026 కార్యక్రమం హైదరాబాద్‌లోని రవీంద్రభారతి ప్రాంగణంలో ఘనంగా జరిగింది. ఈ ఏడాది అవార్డుకు మెదక్ జిల్లా, మెదక్ పట్టణానికి చెందిన సామాజిక సేవకురాలు వేగ్గళం సీతాలత శ్రీదేవి ఎంపికయ్యారు. దివ్యాంగులు, మహిళలు, శిశువులు మరియు వృద్ధుల సంక్షేమం కోసం ఆమె ఎన్నో సంవత్సరాలుగా చేస్తున్న సేవలను గుర్తించి గౌరవప్రదమైన మహాత్మా గాంధీ నేషనల్ అవార్డును సభాముఖంగా ఆమెకు అందజేశారు. సమాజంలోని వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి శ్రీదేవి చేపట్టిన కార్యక్రమాలు ప్రశంసనీయం. వారి సేవా భావం, అంకితభావం మరియు నిస్వార్థ కృషి అనేక మందికి ఆదర్శంగా నిలుస్తున్నాయి.ఈ ప్రతిష్టాత్మక అవార్డు అందుకోవడం ఆమె కుటుంబ సభ్యులకు మాత్రమే కాకుండా మెదక్ పట్టణ ప్రజలకు కూడా గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు మరియు స్థానికులు ఆమెను అభినందించారు. సమాజ సేవలో ఆమె మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ, వేగ్గళం సీతాలత శ్రీదేవి కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

# ఫిబ్రవరి 12 భారత్ బంద్‌కు కాంగ్రెస్ పూర్తి మద్దతు



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఆసిఫాబాద్ కొమరం భీం జిల్లా:డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ఆసిఫాబాద్ జిల్లా ఫిబ్రవరి 12 న 10 కేంద్ర కార్మిక సంఘాలు, రైతు సంఘాల మద్దతుతో నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మె (భారత్ బంద్)కు పూర్తి ఐక్యతా మద్దతు తెలుపుతున్నట్లు డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క తెలిపారు. బీజేపీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక సంస్కరణలు, కొత్త లేబర్ కోడ్లు కార్మికుల హక్కులను బలహీనపరచాయని ఆమె విమర్శించారు. ఉద్యోగ భద్రతను తగ్గించి, యజమానులకు అధిక స్వేచ్ఛ కల్పించడం ద్వారా కార్మికుల జీవనోపాధిపై ప్రభావం చూపుతున్నాయని పేర్కొన్నారు. రైతు సంఘాలు కూడా ఈ బంద్‌కు మద్దతు తెలపడం పరిస్థితుల తీవ్రతకు నిదర్శనమని తెలిపారు.కార్మికులు, రైతుల న్యాయం,గౌరవం కోసం జరుగుతున్న ఈ ప్రజాస్వామ్య పోరాటంలో కుమరం భీమ్ జిల్లాలోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సంఘీభావంగా నిలవాలని, మండల కేంద్రాల్లో మండల అధ్యక్షులు ఈ బంద్ ను విజయవంతం చేయాలని సుగుణక్క పిలుపునిచ్చారు.

# ఆర్టిఐ అధికారి ఆకస్మిక తనిఖీలు



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:సమాచార హక్కు చట్టం ఆర్టీఐ అమలు తీరును పరిశీలించేందుకు రాష్ట్ర కమిషనర్ పి వి శ్రీనివాస్ రావు ఖమ్మం ప్రభుత్వ కార్యాలయాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు....ఎన్ ఎస్ పి క్యాంపులో ఉన్న సర్కిల్ త్రీ ఇరిగేషన్ కార్యాలయం పాత బస్సు స్టాండ్ సమీపం లోని ఖమ్మం ఆర్ డి ఓ కార్యాలయాలలో తనిఖీలు నిర్వహించి ఆర్ టి ఐ రికార్డు లను పరిశీలించారు..ఇరిగేషన్ కార్యాలయాలయంలో ఆర్టీఐ చట్టం ప్రకారం 4(1) కింద పదిహేడు అంశాలతో కూడిన సిటిజెన్ చార్ట్ ఏర్పాటు చేయకపోవడం పై కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేసారు..ఆర్ టి ఐ చట్టం ప్రకారం క్రింద రికార్డు లను సరిగ్గా నిర్వహించకపోవడం పై కూడా ఆసంతృప్తి వ్యక్తం చేసారు.. ఆర్ డి ఓ కార్యాలయం లో ఆర్ టి ఓ రికార్డులను పరిశీలించారు అక్కడ కూడా పరిశీలించి నిర్వహణ తీరును అభినందించారు..అయితే 4(1) బి ప్రకారం పదిహేడు అంశాల తో కూడిన సిటిజెన్ చార్ట్ ఏర్పాటు చేయకపోవడం పై అసంతృప్తి వ్యక్తం చేసారు

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సూర్యాపేట జిల్లా ఎస్పీ

మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా:కోదాడ మున్సిపాలిటీ పరిధి కొమరబండ, సాలార్జంగ్ పేట కాలనీ, బాలాజీ నగర్ వార్డుల్లో పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళి, ఎన్నికల భద్రత ను పర్యవేక్షణ చేసిన జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ . ఎస్పి తో పాటు కోదాడ డివిజన్ డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, పట్టణ ఇన్స్పెక్టర్ శివ శంకర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, సిబ్బంది ఉన్నారు.




# క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో పోలీస్ బందోబస్తు



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మంఅడిషనల్ డీసీపీ లా&అర్డర్లివైరా మున్సిపాలిటీలో కొనసాగుతున్న ఎన్నికల నేపథ్యంలో పలు క్రిటికల్ పోలింగ్ స్టేషన్లను అడిషనల్ డీసీపీ (లా &ఆర్డర్) ప్రసాద్ రావు సందర్శించి పోలీస్ బందోబస్త్ పర్యవేక్షిస్తున్నారు. పల్లిపాడులో ఎన్నికల భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్ పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికలు పూర్తిగా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛాయుతంగా నిర్వహించేందుకుఅవసరమైన అన్ని రకాల చర్యలను తీసుకోవాలని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ప్రజలు శాంతియుతవాతావరణం లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

## -ఎమ్మార్వోలకు సమ్మె నోటీసు అందజేసిన హమాలీ సంఘం



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట :చేగుంట మండలం, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జాతీయ కార్మిక సంఘాలు, ఫెడరేషన్లు ఇచ్చిన పిలుపులో భాగంగా ఫిబ్రవరి 12న నిర్వహించనున్న ఒక్కరోజు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు చేగుంట హమాలీ సంఘం పూర్తి మద్దతు ప్రకటించింది. ఈ మేరకు బుధవారం చేగుంట తాసిల్దార్ శివప్రసాద్ కు గ్రామ సర్పంచ్ సంద్రగు స్రవంతి సతీష్ కి హమాలీ సంఘం నాయకులు సమ్మె నోటీసులను అందజేశారుఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాల స్థానంలో తెచ్చిన 4 లేబర్ కోడ్ లను అమల్లోకి తెస్తూ 2025 నవంబర్ 21న ఇచ్చిన నోటిఫికేషన్ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం అధ్యక్షులు దుర్గి నర్సింలు, కార్యదర్శి సోమ వెంకటేష్, నాయకులు మురాడి స్వామి తదితరులు పాల్గొన్నారు

# పెద్దపులి కోసం వెతుకుతున్న ఫారెస్ట్ అధికారులు

## గ్రామాలలో ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలి

మన ప్రజాప్రతినిధి/మనకొండూరు తేదీ 11 ఫిబ్రవరి :మానకొండూరు నియోజకవర్గం లోని పలు గ్రామాలలో వేములవాడ ఫారెస్ట్ రేంజ్ అధికారిఎస్ బాలకృష్ణ ఆధ్వర్యంలో పెద్దపులి ఆచూకీ కోసం పలు గ్రామాలలో విస్తృతంగా తిరుగుతూ ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలందరూ పొలాలలో వెళ్లేటప్పుడు గుంపులు గుంపులుగా వెళ్లాలని కోరారు. పొలాల వద్ద పశువులను జాగ్రత్తగా చూసుకోవాలని తెలియజేశారు. గ్రామాలలో పెద్దపులి సంచారం విషయము తెలిస్తే వెంటనే మాకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కే సుదర్శన్, బేస్ క్యాంప్ వాచర్స్ రవి, బలరాం, గంగాధర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# అసెంబ్లీలో 11 నిమిషాలే వైసీపీపై స్పీకర్ వ్యంగ్యం

అమరావతి, ఫిబ్రవరి 11 (మనప్రజాప్రతినిధి):ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం అనంతరం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ మరియు ఆ పార్టీ సభ్యులు సభకు హాజరయ్యారు. అయితే వారు సభలో సుమారు 11 నిమిషాలు మాత్రమే ఉండి నిరసన వ్యక్తం చేస్తూ బయటకు వెళ్లిపోయారు.ఈ పరిణామంపై అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు స్పందించారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో మాట్లాడుతూ వైసీపీ సభ్యుల తీరుపై వ్యంగ్య వ్యాఖ్యలు చేశారు. “11వ తేదీన, 11 మంది, 11 నిమిషాలు ఉండి వెళ్లిపోయారు. అంతకుమించి ఎక్కువ సమయం లేరుగా” అంటూ వ్యాఖ్యానించారు.అదేవిధంగా సభ్యులు సభా సంప్రదాయాలను గౌరవించి



# ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

మన ప్రజా ప్రతినిధి తెలుగు సూర్యాపేట జిల్లా:సూర్యాపేట జిల్లా...సూర్యాపేటబిమున్సిపాలిటీ కేంద్రంలో విద్యానగర్, శ్రీరామ్ నగర్ కాలనీ వార్డుల్లో, చివ్వేంల మండల పరిది కాశింపేట గ్రామంలో పోలింగ్ సెంటర్స్ సందర్శించి పోలింగ్ సరళి, ఎన్నికల భద్రత పరిశీలించిన ఎస్పి నరసింహ ఐపిఎస్ . మున్సిపాలిటీ లో ఓటరుగా ఉన్న ప్రతిఒక్కరూ వారి ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఎస్పి కోరారు. ఎస్పితో పాటు సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివకుమార్, సిబ్బంది ఉన్నారు.



# ప్రశాంతంగా కొనసాగుతున్న ఐదు మున్సిపాలిటీల ఎన్నికల ప్రక్రియ

మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం పోలింగ్ సరళి, పోలీస్ బందోబస్త్ పరిశీంచిన పోలీస్ కమిషనర్ జిల్లాలో కొనసాగుతున్న ఐదు మున్సిపాలిటీ ఎన్నికలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఎదులాపురం, వైరా, కల్లూరు, మధిర, సత్తుపల్లి మున్సిపాలిటీలో కొనసాగుతున్న ఎన్నికల నేపథ్యంలో పలు పోలింగ్ స్టేషన్లను పోలీస్ కమిషనర్ సందర్శించారు. పోలీస్ బందోబస్త్ ఎన్నికల భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు, రామానుజం, కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ తో పోలింగ్ ప్రక్రియ, బందోబస్త్ ఏర్పాట్లపై చర్చించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్ పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికలు పూర్తిగా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛా యుతంగా నిర్వహించేందుకుఅవసరమైన అన్ని రకాల చర్యలను తీసుకోవాలని, పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు శాంతియుతదవాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశామని తెలిపారు.



# కల్లూరు మున్సిపాలిటీ ఎన్నికల బందోబస్తు ను పర్యవేక్షిస్తున్న అడిషనల్ డీసీపీ [అడ్మిన్]

మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా కల్లూరు:పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం కల్లూరు మున్సిపాలిటీలో కొనసాగుతున్న ఎన్నికల నేపథ్యంలో పలు క్రిటికల్ పోలింగ్ స్టేషన్లను అడిషనల్ డీసీపీ (అడ్మిన్) రామానుజం సందర్శించి పోలీస్ బందోబస్త్ పర్యవేక్షిస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్ పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికలు పూర్తిగా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛా యుతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలను తీసుకోవాలని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు శాంతియుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు




# ప్రభుత్వ పాఠశాలకు వాటర్ ప్లాంట్ వితరణ

మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట :చేగుంట మండలంలోని సుప్రసన్న సోలార్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ సహారంతో వల్లభాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల దాహార్తిని తీర్చడానికి వాటర్ ప్లాంటుతో,పాటు కుర్చీలు, బెంచీలు, ఫైర్ ఎగ్జిస్టింగ్ సిలెండరులు లను మేనేజర్ సురేష్ బాబు, మల్లికార్జున్ ఆధ్వర్యంలో పాఠశాల కు అందచేశారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత తెలిపారు ఈ కార్యక్రమంలో అమ్మ ఆత్మ కమిటీ చైర్మన్ యాదమ్మ, అంగన్వాడి టీచర్ శోభ, లక్ష్మమ్మ, బాలమ్మ, నరసమ్మ, గ్రామస్థులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# అస్సాంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్న ప్రధాని నరేంద్ర మోదీ

డిబ్రుగఢ్, ఫిబ్రవరి 11 (మనప్రజాప్రతినిధి): ప్రధాని నరేంద్ర మోడీ ఫిబ్రవరి 14న అస్సాం రాష్ట్రాన్ని సందర్శించనున్నారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడంతో పాటు ప్రారంభోత్సవాలు నిర్వహించనున్నారు. రాష్ట్ర మౌలిక వసతుల అభివృద్ధికి సంబంధించిన కీలక కార్యక్రమాల్లో ఆయన పాల్గొననున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ పర్యటనలో భాగంగా డిబ్రుగఢ్ జిల్లా పరిధిలోని చాబువా ప్రాంతంలో డిబ్రుగఢ్మోరాన్ జాతీయ రహదారి మార్గంపై నిర్మించిన అత్యవసర విమాన దిగుబడి పట్టీపై ప్రధాని ప్రయాణించే విమానం దిగడం, తిరిగి ఎగిరిపోవడం జరగనుంది. ఈశాన్య భారతదేశంలో రహదారి ఆధారంగా నిర్మించిన తొలి అత్యవసర విమాన సదుపాయం ఇదే కావడం విశేషం. రక్షణ అవసరాలు, విపత్తు నిర్వహణ వంటి సందర్భాల్లో ఈ దిగుబడి పట్టీ ఉపయోగపడనుందని అధికారులు తెలిపారు. ఈశాన్య ప్రాంత మౌలిక వసతుల అభివృద్ధిలో ఇది కీలక మైలురాయిగా భావిస్తున్నారు. ప్రధాని పర్యటనతో అస్సాంలో అభివృద్ధి కార్యక్రమాలకు మరింత ఊతం లభించనుందని ప్రభుత్వం పేర్కొంది.

